# BBC LEARNING ENGLISH
# Essential English Conversation
## నివాసం దగ్గర : దగ్గర్లో ఏదన్నా ... ఉందా?

**కల్యాణి**

హాలో! బావున్నారా? Essential English Conversationలకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి. మీరుండే నగరంలో ఏవెక్కడుంటాయో కనుక్కోవడం - ఇప్పుడు నేర్చుకుందురు గాని.

ఇదిగో ... వీరిద్దరూ దగ్గర్లో ఏదన్నా రెస్టరెంటుందా అని మాట్లాడుకుంటున్నారు, వినండి.

***Sian***
*Is there a restaurant near here?*

***Phil***
*Yes, there is. It's on Station Road.*

***Sian***
*Thanks!*

**కల్యాణి**

కాస్త కష్టంగా ఉందా ... మరేం పర్లేదు, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి చూద్దాం ఉండండి ... మొట్టమొదటా ... షాన్ ఏమందీ, is there' అంటే ఏదన్నా ఉందా, 'restaurant' అంటే రెస్టరెంటు, 'near here' - ఇక్కడికి దగ్గర్లో అని అడిగింది. అంటే ఇక్కడికి దగ్గర్లో ఏదన్నా రెస్టరెంటుందా అని అర్థం.

విని మీరూ అనండి.

*Is there a restaurant near here?*

'దగ్గర్లో ఏమన్నా ఉన్నాయా' – అని వేటి గురించి అడగాలంటే - ఇలా కనుక్కోవచ్చు. ఒకసారి విని మీరూ అనండి.

దగ్గర్లో ఏదన్నా బజారుందా?
Is there a market near here?

దగ్గర్లో ఏదన్నా సూపర్ మార్కెట్ ఉందా?


© British Broadcasting Corporation 2017

Is there a supermarket near here?

దగ్గర్లో ఏదన్నా ఆసుపత్రి ఉందా?

Is there a hospital near here?

దగ్గర్లో ఏదన్నా బస్టాండ్ ఉందా?

Is there a bus station near here?

**కల్యాణి**

ఆప్పుడు ఫిల్ 'Yes, there is' ఉంది, అని చెప్పి తర్వాత'It's on Station Road', అది స్టేషన్ రోడ్డు మీద ఉంటుందని కూడా చెప్పాడు. 'It's on…' అన్నాక వీధి పేరు కలపాల్సి ఉంటుంది. వీధిని 'street' అనీ, 'road' అనీ అంటాం. వినీ మీరూ అనండి.

*Yes, there is. It's on Station Road.*

**కల్యాణి**

అప్పుడు సహాయం చేసినందుకు షాన్ 'thanks!' వినీ మీరూ అనండి.
*Thanks!*

**కల్యాణి**

బాగుంది – ఇదిగో ఇక్కడ వీళ్లు కూడా ఏవెక్కడుంటాయో ఒకరినొకరు అడిగి తెలుసుకుంటున్నారు. వినీ, మీరెలా అన్నారో గుర్తు చేసుకోండి.
*Is there a park near her?*

*Yes, there is. It's on King George Street.*

*Thanks!*

Claire కి 'hotel' వివరాలు కావాలి.

*Is there a hotel near here?*

*Yes, there is. It's on East Street.*

*Thanks!*


© British Broadcasting Corporation 2017

సరే, మరోసారి చేసి చూద్దామా? ఇప్పుడు ఈ ఇంగ్లీష్ వాక్యాల్ని విని, తిరిగి అనండి.

*Is there a restaurant near here?*

*Yes, there is.*

*It's on Station Road.*

*Thanks!*

సరే, ఈ ఇంగ్లీష్‌ని మీరెంత బాగా గుర్తు పెట్టుకున్నారో చూద్దాం! ఏదీ, ఈ తెలుగు వాక్యాల్ని ఇంగ్లీష్‌లో అనండి.

*దగ్గర్లో ఏదన్నా రెస్టరెంట్ ఉందా?*
*Is there a restaurant near here?*
*ఆ, ఉంది.*
*Yes, there is.*

*స్టేషన్ రోడ్డు మీద.*
*It's on Station Road*

*Thanks!*

బ్రహ్మాండం – ఇంగ్లీష్‌లో మీ ఊర్లో ఏవి ఎక్కడున్నాయో కనుక్కోడం తెలిసింది కదా. మరి షాన్ ప్రశ్నకు జవాబివ్వండి.
*Is there a restaurant near here?*

*Thanks!*

ఇప్పుడు పూర్తిగా మరోసారి విని మీ జవాబు సరి చూసుకోండి.

***Sian***
*Is there a restaurant near here?*

***Phil***
*Yes, there is. It's on Station Road.*

***Sian***


© British Broadcasting Corporation 2017

*Thanks!*

Well done, భలే చక్కగా చేశారే, ఇప్పుడు మీరు ఇంగ్లీష్‌లో- ఏవి ఎక్కడున్నాయో చెప్పగలరు, ఎదుటివారిని అడిగి తెలుసుకోగలరు. ఇక మీ మిత్రులతో కలిసి ఇంగ్లీష్‌లో అభ్యాసం చేస్తూ ఉండండి. రోజు వారీగా వాడే - Essential English ని నేర్పే మరిన్ని కార్యక్రమాల కోసం మమ్మల్ని మళ్లీ కలవండి. Bye!


© British Broadcasting Corporation 2017